www.prajasakti.com
ప్రజాశక్తి
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం 29 జనవరి 2023



ఇక్కడ ప్రొటో కాల్ పట్టదా..!

○ఐఎఎస్, ఐపిఎస్‌ల వివాదం
○అడిగేవారు లేరు..ఎవరూ పట్టించుకోరు
○స్వాతంత్ర్యదినోత్సవంలో అలకలు

ప్రభుత్వం ప్రొటోకాల్‌కు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది. ఎవరి స్థానం ఎక్కడ..ఎంత ప్రాధాన్యత.. ఏయే సభల్లో ఎవరు ఎక్కడ కూర్చోవాలి. ఆహ్వాన పత్రాల్లో ఎవరిపేరు ఏ స్థానంలో ఉండాలి... అనే అంశాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.కొంత కాలంగా ఆధికార పార్టీనేతల మధ్య వివాదం సాగింది. మంత్రులు, ఎంఎల్‌ఎల మధ్య ఈ విషయం దుమారం రేపింది. ఇప్పుడు ఐఎఎస్, ఐపిఎస్‌ల మధ్య నడుస్తున్నట్లు కనిపిస్తుంది. ఆగస్టు 15, జనవరి 26 రోజుల్లో పోలీసు పెరెడ్ గ్రౌండ్‌లో కనీసం ప్రొటో కాల్ అమలు కావడం లేదనే బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. ప్రొటో కాల్‌లో పేరు లేకపోయినా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వేదిక ఎక్కడంతో మనస్పర్ధలు బయటపడుతున్నట్లు తెలుస్తోంది. అటు ఉన్నతాధికారుల, ఇటు అధికారుల్లోనూ ఇది తీవ్ర చర్చకు దారితీస్తుంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వం ప్రొటో కాల్ విషయంలో ఉదాసీనంగా ఉండడంతో తీవ్ర చర్చకు దారితీస్తుంది. చూసేందుకు చిన్న విషయంలా కనిపిస్తున్నా అటు రాజకీయనేతలు, ఇటు అధికారులు, సామాన్య ప్రజల్లో ఇది తీవ్ర చర్చకు దారి తీస్తుంది. ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవం నగరంలోని పోలీసు పెరెడ్ గ్రౌండ్‌లో ప్రతేడాది ఘనంగా నిర్వహిస్తారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఆరోజు ముఖ్య అతిథిగా వచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా ఉంటారు. ఇక్కడ వేదిక పై ఎవరు ఉంటాలి అనే విషయం ప్రొటో కాల్‌లో ఉంటుంది. జిల్లా ప్రొటోకాల్ అధికారి బాధ్యతలు డిఆర్‌ఒ నిర్వహిస్తారు. గతేడాది ఆగస్టు 15న జరిగిన వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి అంబటి రాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇక్కడ వేదికపై ఎవరు కూర్చోవాలో ప్రొటోకాల్‌లో ఉంటుంది. అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలుండాలి. ఆరోజు జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు కింద వరుసలో కూర్చు న్నారు. అప్పుడే సభకు వచ్చిన నగర మేయర్ స్రవంతి నేరుగా వేదికపై ఎక్కి కుర్చిలో కూర్చు న్నారు. కొత్తకా వడంతో ఆమెకు ప్రొటోకాల్ తెలియదని అప్పుడు గుస గుసలాడు కున్నారు. ఇదే సమయంలో వేదికపై నాన్ ఐపిఎస్, ఐఎఎస్ క్యాడర్‌కు చెందిన

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

అధికారులు ఖాళీగా ఉన్న కుర్చీల్లో ఆశీసులయ్యారు. కేబినెట్ హోదా కలిగిన జెడ్‌పి ఛైర్ పర్సన్ కింద కూర్చో ఉండడం , తక్కువ హోదా కలిగిన ప్రజాప్రతినిధులు, అధి కారులు వేదికపై ఉండడంతో అప్పుడే ఒక ప్రజా ప్రతినిధి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అప్పుడే ప్రొటో కాల్ అధికారిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇలాంటి తప్పిదాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాల్సిన ప్రొటో కాల్ అధికారులు మారినట్లు కనిపించడం లేదు. ఇటీవల జరిగిన 74వ గణతంత్రదినోత్సవంలోనూ ఇలాంటి సీన్ రిపీట్ అయినట్లు అధికారవర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ చక్రధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాధారణంగా కలెక్టర్, ఎస్‌పి, జాయింట్ కలెక్టర్, ఇతర ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు వేదికపై కోర్చోవడం పరిపాటిగా జరుగుతోంది. ప్రస్తుతం ప్రొటో కాల్‌కు అధికారులు తిలోదకాలు ఇచ్చారనే ప్రచారం సాగుతోంది. నాన్ ఐఎఎస్, ఐపిఎస్ అధి కారులకు ప్రాధాన్యత ఇచ్చారనే గుసగుసలాడు తున్నారు. అడిషనల్ ఎస్‌పి హైమవతి, ఎస్ఇబి అధికారి శ్రీలక్ష్మీ, నెల్లూరు ఆర్‌డిఒ, డిఆర్‌ఒ, ఎఆర్ ఎఎస్‌పి, వంటి అధికారులు తమకు తామే కుర్చీలు తీసుకొని కుర్చుండిపోయారు. జిల్లా జడ్జి యామిని కార్యక్రమానికి వచ్చి కొద్ది సేపు ఉండి వెళ్లిపోయారు. కార్యక్రమానికి ముందు కనిపించిన ఐఎఎస్ అధికారి మున్సిపల్ కమిషనర్ డి.హరిత కనిపించకుండా పోయారు. సాధారణంగా ఐఎఎస్, ఐపి ఎస్‌లకు ఈ కార్యక్రమంలో ప్రాధాన్యత ఉంటుంది. జిల్లా ప్రొటో కాల్ అధికారులు ఈ విషయాలు పట్టించుకోకుండా ఎవరికి వారే వేదికను పంచుకునేలా వ్యవహరించారనే విమర్శలున్నాయి . పోలీసు పెరెడ్ గ్రౌండ్ కావడంతో ఎక్కువ మంది పోలీసు అధికారులు అంతా తామై వ్యవహరించినట్లు గుసగున లాడుతున్నారు. జిల్లా స్థాయి అధికారుల్లో ప్రొటోకాల్ వివాదం వివాదాలకు కేంద్రంగా మారుతున్నాయి. ఇదే సమయంలో ప్రజాప్రతినిధులు మధ్య ప్రొటో కాల్ వివాదాలు పెరుగుతున్నాయి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రొటో కాల్ విషయంలో ఖచ్చితంగా వ్యవహరించకపోతే మరింత ముదిరే అవకాశా లున్నాయి.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం మోహన్‌రావు

జిఒ నెంబర్ 1 అమలుతో ప్రజాస్వామ్య హక్కులపై దాడి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

జిఒ నెంబర్ 1 అమలుతో ప్రజా స్వామ్య హక్కుల దాడి చేయడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం మోహన్‌రావు పేర్కొన్నారు. రూరల్ మండలం పొట్టేపాళెంలో జిఒ నెంబర్ 1- ఒకటి ప్రజాస్వామ్య హక్కులపై దాడి అనే అంశంపై బహిరంగ అధ్యయన వేదిక నిర్వహించారు. శనివారం జరిగిన ఈ బహిరంగ అధ్యయన వేదికలో మోహన్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదరణను సాధ్యం గాని ప్రత్యామ్నాయాలు ప్రజలకు చూపిస్తూ ప్రయివేటు స్థలాలు, మైదానాలు వంటి స్థలాల్లో సమావేశాలను పెట్టుకోవాల్సిన దుస్థితి తీసుకొస్తున్నారని, స్వాతంత్రానికి పూర్వంలో ఉన్న పోలీస్ చట్టం తీసుకొచ్చారని విమర్శించారు. వెంటనే చీకటి జీఓను ఉపసంహరించుకోవాలన్నారు. వేదికలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, మండల నాయకులు ఎడవల్లి రమణయ్య, జానా లక్ష్మీ ప్రసాద్ ముత్యాల నాగయ్య, ఏ అనిల్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలకు 1067 మంది గైర్హాజరు

ప్రజాశక్తి -వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలో శనివారం ఉదయం జరిగిన డిగ్రీ ఐదో సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 871 మంది విద్యార్థులకు గాను 784 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలకు 87 మంది గైర్హాజరు అయ్యారు. మత్తంగా 1067 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పలువురు డిబార్ అయ్యారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పరీక్షలు నిర్వహించినట్లు పరీక్షల నిర్వాహణాధికారి ప్రభాకర్ తెలిపారు.

సృజనాత్మకత వెలికితీతకు

వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వైజ్ఞానిక ప్రదర్శనలను పరిశీలిస్తున్న మంత్రి కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహద పడతాయని, ఆ నేపథ్యంలో సైన్స్ ఫెయిర్ లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక దర్గామిట్ట సమీపంలోని జెడిపి బాలుర హైస్కూల్లో శనివారం జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారం భమయ్యాయి. ఈ ప్రదర్శనల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు, మేయర్ స్రవంతి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మంత్రి అభి నందనలు తెలిపారు. సైన్స్‌కు సంబంధించిన పరిశోధనలు విస్తృతంగా నిర్వహించాలని, ఆ ప్రయోజనాలు మానవాళికి ఉపయోగకరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల క్రితమే భారతదేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందు బాటులో ఉందని, ఇతర దేశాల కంటే మనం ఏమాత్రం తక్కువ కాదని, అన్ని రంగాల్లో మన దేశం అభివృద్ధి పథంలో ముందంజలో ఉందన్నారు. సైన్స్ ఫెయిర్లో బహు మతులు పొం దడం కంటే పాల్గొనడం చాలా ముఖ్యమని, ఈ విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలను గురించి వారి వివరణను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినం దించారు. మండల స్థాయిలో ఎంపికైన 186 ప్రదర్శనలను ఈ సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ఏర్పాటు చేశారు. వీటిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికవుతారని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. వైసిపి సేవాదళ్ అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, విద్యాశాఖ ఆర్‌జెడి సుబ్బారావు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ పాల్గొన్నారు.

వెట్టిచాకిరి నుంచి గిరిజన కుటుంబానికి విముక్తి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వెట్టి చాకిరీలో మగ్గిపోతున్న ఓ గిరిజన కుటుంబానికి పోలీసులు విముక్తి కల్పించారు. మండలం లోని మల్లికార్జునపురం ఎస్‌సిటి కాలనీకి చెందిన ఎల్లసిరి మణి తన భార్య మాధవి, ఇద్దరు కుమారులు చైతన్య, రమణలతో కలసి కడప జిల్లా పరిధిలోని రాయచోటి ప్రాంతంలో ఇటుకల బట్టి యజమాని జి. మోహన్‌బాబు నాయుడు వద్ద సిమెంట్ పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో యజమానికి ఆ కుటుంబం రూ. 3 లక్షలు బాకీ చెల్లించాల్సి ఉంది. అది చెల్లించే వరకు పోవడానికి వీల్లేదని వారిని నిర్బంధించాడు. ఈ నేపథ్యంలో మణి ఆరోగ్యం క్షీణించి పనిచేయలేని పరిస్థితి ఏర్పడింది. కడుపునొప్పి, అధిక జ్వరం వల్ల ఫిట్స్ వచ్చాయి. ఆస్పత్రికి కూడా తీసుకుపోకుండా నిర్బంధిం చాడు. దాంతో భార్య, బిడ్డలు తీవ్ర భయాందోళనకు లోనయ్యారు. మణి కుటుంబాన్ని పెడుతున్న చిత్ర హింసల గురించి ఆయన తండ్రి వెంకట రమణయ్య ద్వారా తెలుసుకున్న ఎపి యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు డిఎల్ శేఖర్ తమ సంఘం ప్రతినిధుల కలసి మణి కుటుంభం సమాచారాన్ని ఎస్‌పి విజయరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కష్ణపట్నం సిఐ వేమారెడ్డిని ఆదేశించారు. ఆయన సూచన మేరకు తోటపల్లి గూడూరు ఎస్ఐ కె. ఇంద్రసేనా రెడ్డి తన సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ తీపలపూడి భాస్కర్ రావు శుక్రవారం రాత్రి కడప జిల్లా రాయచోటి ప్రాంతానికి వెళ్లారు.మోహన్ బాబు నాయుడు నిర్బంధంలో ఉన్న మణి ఆయన భార్య, బిడ్డలను హెచ్.సి భాస్కర్ రావ్ విడిపించుకొని వచ్చి కుటుంభ సభ్యులకు అప్పగించారు. మణి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

లోకేష్‌కు సంఘీభావం

ప్రజాశక్తి -కందుకూరు : టి డి పి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా 2వ రోజు కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలంలో జరుగుతున్న పాదయాత్రలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పాల్గొని మద్దతు తెలిపి శాలువాతో సత్కరించారు. మోషేతో పాటుగా బద్దిపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు తాటిపర్తి జాన్ వెస్లీ, కందుకూరు నియోజకవర్గం ఎస్‌సి సెల్ కార్యదర్శులు కసుకుర్తి నవరత్నం, గౌడపేరు ప్రసాద్ రావు, గౌడపేరు అనిల్, తాతపూడి జాఘవా ఉన్నారు.

ఎంఎల్‌ఎతో కనకారావు భేటి

ప్రజాశక్తి -కందుకూరు :ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డిని కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరి కనకారావు శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 30వ తేదీలోపు నియమించాల్సిన గహా సారథుల నియామకాలు, ఫిబ్రవరి 1వ తేది నుంచి జరగాల్సిన గహా సారథుల శిక్షణా సమావేశాలు గురించి వారిద్దరూ చర్చించారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. పురపాలక సంఘం నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా షాపుల్లోకెళ్లి స్వచ్ఛత గురించి వివరించారు. ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్త ,పొడి చెత్త గురించి వివరిస్తూ షాప్‌లో వాళ్లతో ఆప్యాయత పలకరిస్తూ ర్యాలీగా ఎంయల్ఎ మహీధర్ రెడ్డి, తహసిల్దార్ డి.సీతారామయ్య, కమిషనర్ ఎస్ మనోహర్, పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ అనంతరము పురపాలక సంఘంలో విద్యార్థులకు ప్లాస్టిక్ రహిత వాటర్ (స్టీల్ బాటిల్స్)ను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అందజేశారు.

నేడు మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు మెగా జాబ్ మేళా నిర్వహి స్తున్నట్లు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. జాబ్ మేళాలో మల్టీ నేషనల్ కంపెనీలు దాదాపు 20 పాల్గొంటాయని చెప్పారు. ఐటీతోపాటు నాన్ ఐటి, సేల్స్, ఫార్మా విభాగాలకు సంబంధించిన ఉద్యోగాలకు ఇక్కడ ఎంపికలు జరుగుతాయని మహీధర్ రెడ్డి చెప్పారు. కందుకూరు ప్రాంత నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

విరాళం అందజేత



ప్రజాశక్తి -కందుకూరు :కందు కూరులోని అంకమ్మ తల్లి ఆలయ పునర్ నిర్మాణం కోసం మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు. శనివారం ఆలయ నిర్మాణానికి తుమ్మపూడి వెంకట సుబ్బారావు భార్య శ్యామల రూ.25,116లు కానుకగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు వై వెంకటరెడ్డికి అందజేశారు.

ఎలుకల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పంటను దెబ్బ తీస్తున్న ఎలుకల నిర్మూలనపై ప్రత్యేక దష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎ. రాజ్‌కుమార్ సూచించారు. శనివారం తోటపల్లి గూడూరు బిట్-1లో డాక్టర్ వైఎస్‌ఆర్ పొలంబడి జరిగింది. మండల వ్యవ సాయ శాఖ అధికారి యు. గీతాకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. విఎఎ వి. వినీల్ రైతులు పాల్గొన్నారు.

కోటంరెడ్డి 'ఆరోగ్యరక్ష'..!

ఉచితంగా ఆపరేషన్లు - ఫిబ్రవరి నుంచి ప్రారంభం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజల కోసం మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోనే తొలిసారిగా తన నియోజకవర్గంలో ఏ రకమైన ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నా పరీక్షలు నిర్వహిస్తారు. అవసరమైతే ఎంత పెద్ద ఆపరేషన్ అయినా ఉచితంగా నిర్వహించడానికి ముందుకొచ్చారు. ఫిబ్రవరి నుంచి దీనిని ప్రారంభించనున్నట్లు ఆయన శనివారం ప్రకటించారు. ఇప్పటికే నియోజకవర్గంలో సాంస్కృతిక, దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హిందూ, ముస్లిం,క్రిస్టియన్ సోదరులు దగ్గర కావడానికి, రాజకీయంగా ప్రయోజనం పొందడానికి నిర్వహిస్తున్నా ప్రజల్లో మంచి గుర్తింపు పొందుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల విషయంలోనూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. గడప గడపకు ఎంఎల్ఎ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రథమంగా ప్రారంభించి, వైసిపి రాష్ట్ర వ్యాపితంగా నిర్వహించడానికి దోహదపడ్డారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేపడుతోన్న కార్యక్రమాలకు ఆపార్టీ ఎంఎల్ఎలు సైతం అవాక్కవుతున్నారు. సొంత నిధులు, దాతల నుంచి విరాళాలు సేకరించి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో ఇతర నియోజకవర్గాల ఎంఎల్ఎలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నారు. తాజాగా నిర్వహిస్తున్న 'ఆరోగ్యరక్ష' నిరుపేదలకు ఉపయోగం కానుంది.

ఫిబ్రవరిలో 'ఆరోగ్యరక్ష' - ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఫిబ్రవరి నుంచి 'ఆరోగ్య రక్ష' పథకం ప్రవేశపెట్టనున్నట్లు నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎందరో పేద ప్రజలు పేదరికంలో పరీక్షలు నిర్వహించుకోలేక, ఆపరేషన్లు అవసరం ఉన్నా చేయించుకోలేక పోతున్నారన్నారు. అలాంటి వారి కోసం ఈ పథకం ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నియోజకర్గంలో తొలుత మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని, పరీక్షల్లో ఎవరికైనా ఏరకమైన ఆర్థిక ఇబ్బందులున్నా గుర్తించి వారికి అవసరమైన ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిసా ,మన్నారు. ఇంటి వద్ద నుంచి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి మళ్లీ ఇంటి వద్ద దిగబెడు తామని, అవసరమైన మందులు ఉచితంగా ఇస్తామ న్నారు. ఇందుకోసం ఆరు కార్పొరేట్ ఆసుపత్రులు ముందుకొచ్చాయని, రెండు పెద్ద స్వచ్ఛంద సంస్థలు సహకారం అందిస్తాయని, 33 మంది ప్రముఖ డాక్టర్లు ,సర్జన్లు ముందుకొచ్చారని, స్నేహితులు, మిత్రులు, దాతల, ఆర్థిక సహకారంతోపాటు, తన సొంత నిధులతో ఈ మంచి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. నియోజ కవర్గంలో సామాన్య కుటుంబానికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలకు ఒక రోజు పరీక్షలు నిర్వహించి, అవసరమైతే ఆపరేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు.

అధికార పార్టీ నాయకులపై విమర్శలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలం ఇస్కపాలెంలో జగనన్న గహ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేప డుతున్న కాలనీలో సుమారు రూ. లక్ష విలువైన ఇసుక చోరీ జరిగిన విషయం తెలిసిందే.దీని వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉందన్న గుసగుసలు వినిపి స్తున్నాయి. జగనన్న గహ పథకంపై ప్రతిపక్ష టిడిపి ఘాటు విమర్శలు గుప్పిస్తోంది. ఇసుక చోరీ పై గహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ షేక్. ముక్తార్ బాషా పోలీసులకు చేసిన ఫిర్యాదుపై ఎటువంటి పురోగతి కనిపించక పోవడం గమనార్హం. దీంతో ఇసుక దొంగలను అధికార పార్టీ కాపాడుతుందేమో అన్న సందేహాలు స్థానికంగా వ్యక్తం అవుతున్నాయి. ఏదేమైనా జగనన్న కాలనీలో జరిగిన ఇసుక చోరీ ఘటన సర్వత్రా చర్చ నీయాంశంగా మారింది.

రొయ్యల సాగుపై సూచనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వెనామి రొయ్యల సాగులో ఫెర్మెంటెడ్ మేత మిశ్రమ వినియోగం రైతులకు బహుళ ప్రయోజనాలను చేకూర్చుతుందని మత్స్య శాఖ శాస్త్రవేత్త డాక్టర్ హరి సాధు సూచించారు. శనివారం మండలంలోని కోడూరు పాతపాలెంలో రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు ఆధ్వర్యంలో వెన్నామి రొయ్యల సాగులో మేతల యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన జరిగింది. ఈ సందర్భంఅ మత్స్య శాస్త్రవేత్త హరి సాధు మాట్లాడుతూ వెన్నామి రొయ్యల సాగులో సక్రమమైన మేత యాజమాన్యం ద్వారా పంట ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చన్నారు. సమస్యలకు శాస్త్రవేత్త హరి సాధు నుంచి పరిష్కారాలను నివత్తి చేసుకున్నారు.

పంచాయతీ ఆదాయం రూ. 1.40 లక్షలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:మండలంలోని నేకునాంపురంలో పంచాయతికి రూ.1.40 లక్షలు ఆదాయం సమకూరింది. గ్రామంలోని సర్వేనెంబరు 1246లోని 102.67 ఎకరాలలోని, సుమారు 7ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువుకు సంబంధించిన భూమిలో ఎండు చిల్లకంపను కొట్టుకుని అమ్ముకునేందుకు శనివారం స్థానిక సచివాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన బహిరంగ వేలంలో నలుగురు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన్నారు. హెచ్చు పాటదారుడు కంచర్ల కోటయ్య రూ.1.40లక్షలకు పాడుకున్నారు. ఈ మేరకు పంచాయతి కార్యదర్శి ఎన్ శ్రీకళ ప్రకటించారు. ఈ నగదును పంచాయతి జనరల్ ఫండ్ ఖాతాకు జమ చేయనున్నట్లు ఆమె వివరిం చారు. పంచాయతి విస్తరణాధికారి సుమంత్, పోకూరు కార్యదర్శి ఎస్‌కె అబ్దుల్‌బారి, గ్రామస్తులు కొల్లూరి గోవిందయ్య, వార్డు సభ్యులు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

పంటల దిగుబడికి సూచనలు

ప్రజాశక్తి -గుడ్లూరు :పంటలు దిగుబడికి మెలుకువలు పాటించాలని రైతులకి ఏవో రవికుమార్ తెలిపారు. వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం సందర్భంగా గుడ్లూరు మండలం సాలిపేటలో రైతుల తోటి అవగాహన సదస్సు శని వారం జరిగింది. తెగుళ్ల భారీ నుండి పైరును కాపాడుకోవడానికి ఎఒ పలు చూరు రైతులకు చేశారు. వ్యవసాయ ఉద్యానవన శాఖ సిబ్బంది ఉన్నారు.

సైకిల్ పాలన రావాలి : ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు : వైసిపి పరిపాలనలో రాష్ట్రం పాతికేళ్లు వెనక్కి వెళ్లిందని, సైకో పాలన పోయి మళ్లీ సైకిల్ పాలన మళ్లీ వస్తేనే ప్రజల బతుకులు బాగుపడతాయని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా, పట్టణంలోని 6వ వార్డులో ఇంటూరి నాగేశ్వరరావు, ఇతర నాయ కులు శనివారం పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేశారు. వార్డులో సమస్యలు తెలుసుకున్నారు. ముస్లిం పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై పార్టీ నేతలకు స్వాగతం పలికారు. నాగేశ్వరరావు మాట్లా డుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీల అభివద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. రంజాన్ పండుగకు చంద్రన్న తోఫా, సబ్సిడీ రుణాలు, షాది మహల్ నిర్మాణాలు, పేద ముస్లింల బిడ్డలకు విదేశీ విద్య లాంటి ఉపయోగకరమైన పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా లోకేష్ పాదయాత్ర దిగ్విజయమవుతుందని నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు అద్భుతమైన స్పందన వస్తుందని తెలిపారు. అనంతరం వార్డులో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు అహ్మద్ బాషా, నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, వార్డు నాయకులు షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ సలీం, రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ రఫీ, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, పార్లమెంట్ కమిటీ నాయకులు బత్తిన ఆదెమ్మ, పసుపులేటి శ్రీనివాసులు, నియోజకవర్గ కమిటీ నాయకులు నాదెండ్ల వెంకట సుబ్బారావు, పట్టణ కమిటీ నాయకులు షేక్ సలాం, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పులి నాగరాజు ఉన్నారు.

ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న ఇంటూరి, దివి శివరాం

తహాశీల్దార్‌కు అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు తహాశీల్దార్ డి.సీతారామయ్యను శనివారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో సత్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చక్రధర్ బాబు చేతుల మీదుగా తహాశీల్దార్ డి.సీతారామయ్యకు ప్రశంసా పత్రం అందుకున్నారు. స్థానిక తాశీల్దారు కార్యాలయం సిబ్బంది సీతారా మయ్యను సత్కరించి అభినందించారు.

మాలకొండను సందర్శించిన ఎస్‌పి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామిని శనివారం ఎస్‌పి విజయరావు సందర్శించారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేకపూజలు చేయించారు. భక్తుల నుంచి రూ. 10,67,401 లక్షలు ఆదాయం సమకూరినట్లు సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్యేక దర్శనం 2,765 మంది దర్శించుకోగా, తద్వారా రూ. 2,76,500, అన్నదానంకు అత్యధికంగా విరాళాల రూపంలో రూ. 4,50,031తో పాటు తలనీలాలు, కుంకు మార్చన, వాహనపూజలు, ఇతర రూపాల్లో ఆలయానికి పై ఆదాయం సమకూరింది.



యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -వెంకటాచలం : వెంకటాచలం, ముత్తుకూరు మండలాల్లోని నక్కల కాలువ మునక ప్రాంత రైతుల ఆవేద యాత్రను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు కష్ణయ్య తెలిపారు. జనవరి 30న వెంకటాచలం, ముత్తుకూరు నక్కల కాలువ మునక ప్రాంతాల గ్రామాలలో పర్యటించేందుకు ఆవేదన యాత్రలో రైతుల భారీగా పాల్గొని విజయంతో చేయవాలన్నారు. నక్కల కాలువలో పూడిక తీయాలన్నారు.

మెరుగైన వైద్య సేవలకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :పేదలు ఖరీదైన వైద్య సేవలు పొందే విషయంలో అప్పులపాలు కాకూడదనే ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని ఆరోగ్యశ్రీ రాష్ట్ర ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ రాష్ట్ర ప్రత్యేక అధికారిగా భాద్యతలు చేపట్టాక తొలిసారిగా నగరానికి విచ్చేసిన ఆయన ఆరోగ్యశ్రీ సేవలు అందుతున్న వైనంపై ప్రభుత్వ, ప్రయివేట్ వైద్యశాలల్లో విస్తతంగా తనిఖీలు నిర్వహించారు. నగరంలోని సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యశ్రీలో గతంలో కేవలం 1057 వ్యాధులకు మాత్రమే అరకొరగా సేవనందించేవారన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం 3225 వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి ప్రతి పేదవానికి ఆరోగ్యపరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. అదేవిధంగా నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యశాలల రూపురేఖలే మార్చి వేశారన్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు అన్ని రకాల మౌలిక వసతులు, ఖరీదైన వైద్య పరికరాలు అందజేశారన్నారు. ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా మేనేజర్ వెంకట మురళి, ప్రొఫెసర్ దారా విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

లాలా లజపతిరాయ్‌కి నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక జాకీర్ హుస్సేన్‌నగర్‌లోని ఎస్‌విఆర్ హైస్కూల్ ఆవరణంలో లాలా లజపతిరాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమి సభ్యురాలు, కళారత్న, డాక్టర్ ఎస్‌పి భారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమానికి ఉత్తేజాన్నిచ్చిన లాలా లజపతి రాయ్ సేవలు ఎనలేనివన్నారు. స్కూల్ కరెస్పాండంట్ అందే శ్రీనివాసులు మాట్లాడుతూ మాట్లాడారు. అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, స్కూల్ ప్రిన్సిపాల్ బి.రమేష్ బాబు, లెక్చరర్ సుదర్శన్ రావు పాల్గొన్నారు.

దుకాణాల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు
మండల కేంద్రంలో పలు దుకాణాలపై జిల్లా ఫుడ్ కంట్రోల్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. పలు దుకాణాల్లో, నాశిరకం, లూజ్, కల్తీ నూనె విక్రయాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ నిరంజ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించామని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. శాంపుల్ ఆయిల్‌ను లేబోరేటరీకి పంపి నూనెలో కల్తీ జరిగినట్లు నిర్ధారణ అయితే షాపు యజమానులపై, కల్తీ ఆహార పదార్థాలు అమ్మినట్లు ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకుంటామన్నారు.

చేతిరాతలో 'అక్షయ' ప్రతిభ

ప్రజాశక్తి-సీతారామపురం
జాతీయ చేతిరాత దినోత్సవం సందర్భంగా 20వ తేదిన కడప జిల్లా పోరుమామిళ్లలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఆల్ ఇండియా హ్యాండ్ రైటింగ్ అసోసియేషన్, అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీలతో నిర్వహించిన చేతిరాత పోటీలలో వేదగర్భ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న పి. అక్షయ ద్వితీయ స్థానాన్ని గెలుచుకుంది. నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాల్లో నుండి సుమారు 4642 మంది విద్యార్థులు హాజరయ్యారు. కడప జిల్లా ఎస్ఎస్ఎ ప్రాజెక్ట్ అధికారి అంబవరపు ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా షీల్డ్, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని పాఠశాల ఛైర్మన్ బొల్లు రామ్మోహన్ శనివారంలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల నిర్వాహకులు జె.బ్రహ్మయ్య, సిబ్బంది అభినందించారు.

ఎంఇఒకు సన్మానం

ప్రజాశక్తి-అనంతసాగరం
మండల విద్యాశాఖాధికారి ఎం.బాలకృష్ణారెడ్డి చేసిన సేవలకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్‌తో విశిష్ట పురస్కారాన్ని అందుకున్నందుకు శనివారం పలువురు సన్మానించారు. మండల వైసిపి కన్వీనర్, జెడ్‌పిటిసి రాపూరు వెంకట సుబ్బారెడ్డి, ఎంపిపి పెయ్యల సంపూర్ణమ్మ, ఎంపిడిఒ మధుసూదన్‌రావు పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

వరికుంటపాడులో పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-వరికుంటపాడు
ఆర్‌బికె పరిధిలో శనివారం ఖరీఫ్ చేయడానికి సంబంధించి వరి పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరికుంటపాడులో గొల్లపల్లి కాంతయ్య వంచల ఈశ్వరమ్మ పొలంలో పంట కోత ప్రయోగాలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎస్ రాజు సిపిఒ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఈ సంవత్సరం వరి పంటలు మాండస్ తుపాను ప్రభావం వల్ల రైతులు చాలా నష్టపోయారని దిగుబడులు తగ్గాయని తెలిపారు. కార్యక్రమంలో డివైఎస్‌ఒలు శోభారాణి, శ్రీనివాసరావు, తహశీల్దార్ అబ్దుల్ అఫీఫ్, ఎఎస్‌ఒలు వెంకటేశ్వర్లు, సుధాకర్, కేశవ్, వీఆర్ఓ శేషారెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శేఖర్, ఇన్సూరెన్స్ అధికారి నవీన్, సర్వే జాషువా, రైతులు పాల్గొన్నారు.

రెడ్డిపాలెంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి



ప్రజాశక్తి-కొడవలూరు
మండలంలోని రామన్నపాలెం, రెడ్డిపాలెం గ్రామాలలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు టిడిపి ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారా లోకేష్ ప్రారంభించడంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి భయం పుట్టిందన్నారు. పాదయాత్రతో వైసిపి ప్రభుత్వం అడ్డుకోవాలని ప్రయత్నాలు ఎన్ని చేసినా నారా లోకేష్ పాదయాత్ర ప్రజల ఆశీస్సులతో ఉండగా ఎవరు కూడా ఏమి చేయలేరని ప్రజల ఆశీర్వాదంతో పాదయాత్రను సంపూర్ణంగా ముగిస్తారని తెలిపారు. యల్లాయపాలెంలో ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి కు లోకేష్ పాదయాత్ర చూసి కార్యకర్తలను అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా ఏ కారణాలు చేత పాదయాత్రలను అడ్డుకోకూడదని వైసిపి కార్యకర్తలకు నాయకులకు తెలియజేశారు. దీనికి ఉదాహరణమే రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుస్తుందని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేసుకుంటున్నారు. మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, దేగ దయాకర్, బద్వేల్ విలేజ్ రెడ్డి, నాశన ప్రసాద్, ఎంపీటీసీ రాజేంద్ర, చెముకుల వెంకయ్య, మలోళి, రమణయ్య పాల్గొన్నారు.

సచివాలయానికి తాళం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండలంలోని చౌట భీమవరం సచివాలయ భవనానికి శనివారం గ్రామస్తులు తాళం వేశారు. గ్రామస్తులు, సర్పంచ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో కొందరు ఆక్రమార్కులు అక్రమంగా భవనం నిర్మిస్తున్నారు. కారణంగా రెవెన్యూ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదన్నారు. కారణంగా సచివాలయానికి తాళం వేసినట్లు ఆయన తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్ఐ నరేష్ సిబ్బందితో వెళ్లి సచివాలయం తాళాలు తీయించారు. త్వరలో సచివాలయం పనులు సజావుగా జరిగేలాచూస్తాం. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి తీర్పులోనే గానీ ఎలా కార్యాలయాలకు తాళాలు వేయడాలని తెలిపారు. చట్టరీత్యా నేరం అన్నారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-సీతారామపురం
పంట సాగు చేసిన రైతులు విఎఎ కు తెలిపి పంట నమోదు తప్పక చేయించుకోవాలని ఎఒ నారాయణ సూచించారు. సీతారామపురం మండలంలోని విఎఎలందరూ ఈ పంట ను త్వరితగతిన నమోదు చేయాలన్నారు. పంట నమోదు ముగిసిన తరువాత విఎఎ, వీఆర్ఓ అథెంటికేషన్ పూర్తిచేసి, రైతులతో ఈకెవైసి సైతం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం కార్యక్రమంలో విఎఎ వెంకటేశ్వర్లు, వీఆర్ఓ భాషా మోహిద్దీన్, ఎఎస్ఒ సతీష్ పాల్గొన్నారు.

కాలువకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి
ప్రజలు ఎదుర్కోంటున్న తాగునీటి ఎద్దడి నివారణకు కాలువ మైనర్ మరమ్మతులు చేయాలని యుటిఎఫ్ మన ఫౌండేషన్ స్థానికుల ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక పట్టణంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ వరప్రసాదంగా వస్తున్న కోన కాలువ తాగునీరుపై చాలా కుటుంబాలు ఆధారపడినప్పటిని ప్రస్తుతం కాలువ పలుచోట్ల పాక్షికంగా దెబ్బతినడం వల్ల పూర్తి స్థాయిలో నీరు దిగువన ఉన్న ప్రజలకు అందకుండా పోతుందన్నారు. వస్తున్న కొద్దిపాటి నీరు ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని రాకపోవడం వల్ల వేసవికాలం కావున నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. దెబ్బతిన్న కాల్వ భాగాలను రిపేర్ చేయించి పూర్తి స్థాయిలో నీరు దిగువకు వచ్చేలా చేసి దాహార్తిని తీర్చాలని కోరారు.

సిఐ రామకృష్ణారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-కోవూరు
విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న కోవూరు సిఐ రామ కృష్ణ రెడ్డిని కొందరు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్‌పిటిసి కవరగిరి శ్రీలత, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ కిషోర్ సింగ్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ బాషా, మండల యువజన విభాగం అధ్యక్షులు మల్లవరపు చిరంజీవి, మండల బిసిసెల్ అధ్యక్షులు కేతా మల్లికార్జున్, మండల సచివాలయాల కన్వీనర్ కవరగిరి ప్రసాద్, కోదండ రామాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మస్తాన్, మండల ఎస్‌సిసెల్ అధ్యక్షులు ఆంజనేయులు, నాయకులు పాలపర్తి ప్రసాద్, చింటూ పాల్గొన్నారు.

బునియాద్ పుస్తకం పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు
హిందీ ఉపాధ్యాయులు గుంజి నాగభూషణం రచించిన బునియాద్ పుస్తకాన్ని విద్యార్థులకు అందజేసినట్లు గండవరం ఉన్నత పాఠశాల హెచ్.యం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్.ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందీని నేర్చుకోవడానికి బునియాద్ పుస్తకం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి ఉన్నతికి ఉపయోగపడే విధంగా రచయిత గుంజి నాగభూషణం ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదివి హిందీ భాషలో ప్రావీణ్యం సంపాదించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శివనాగభూషణం విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌టిసిలో ప్రథమ చికిత్సపై అవగాహన

ప్రజాశక్తి-కావలి
ప్రమాదవశాత్తు గుండె, శ్వాస ఆగినవారి ప్రాణాలను కాపాడే ప్రయత్నాన్నే హృదయ శ్వాస పునర్జీవనం సిపిఆర్, (కార్డియో పల్మనరీ రెస్కస్టేషన్) అంటారని రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ శిక్షకులు బి.లక్ష్మీనంద పేర్కొన్నారు. ఎపిఎస్ ఆర్‌టిసి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శనివారం కావలి బస్టాండ్‌లో ప్రథమ చికిత్స, విపత్తు నిర్వహణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రెడ్‌క్రాస్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లక్ష్మినంద మాట్లాడారు. ప్రయాణంలో సిబ్బంది లేదా ప్రయాణికులకు ప్రమాదావశాత్తు గుండె లేదా శ్వాస ఆగిపోతే నాలుగు నిముషాలలోగా సి.పి.ఆర్. విధానం ద్వారా

అవగాహన కార్యక్రమం చేపడుతున్న రెడ్‌క్రాస్ సభ్యులు

కృత్రిమ శ్వాస కల్పించడం, గుండెపై ఒత్తిడి కలుగజేయడంతో సదరు అవయవాలు పనిచేయడం ప్రారంభిస్తాయన్నారు. ఈ విధానాన్ని లక్ష్మనంద మనిషి బొమ్మను చూపిస్తూ సోదాహరణంగా వివరించారు. అదే విధంగా తల, ఇతర అవయవాలు గాయపడినప్పుడు అందుబాటులోని రుమాలు లేదా చున్నీని ఉపయోగించి కట్లు కట్టడం (బ్యాండేజ్), గాయపడిన సురక్షితంగా వ్యక్తులను తరలించడం ప్రదర్శించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రమాద నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీన ఆర్‌టిసి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బస్టాండ్‌లోని వ్యాపారుల సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామకృష్ణ, అసిస్టెంట్ గ్యారేజ్ ఇన్‌ఛార్జి బాబురావు, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్, రెడ్‌క్రాస్ వాలంటీర్ నచికేత్, డ్రైవర్లు, సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

బకాయిలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సీతారామపురం
పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న స్త్రీ నిధి రుణాలను చెల్లించకుండా మిగిలిపోయిన మొండి బకాయిలను వేగవంతంగా రికవరీ చేయాలని శ్రీనిధి మేనేజర్ హరీష్ కుమార్ తెలిపారు. శనివారం డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బిడబ్ల్యు సుధాకర్ రావుతో కలిసి గుండుపల్లి గ్రామంలో పర్యటించారు. మండలంలోని 20 గ్రామ సంఘాలలోని ఒబి విఒఎలు, 4 క్లస్టర్‌లోని సిసిలు తమ పరిధిలో స్త్రీ నిధి రుణాలు తీసుకున్న వారి వద్ద వెంటనే రుణాలను రికవరీ చేయాలన్నారు. అనంతరం వెలుగు ఎపిఎం సుధాకర్ రావు మాట్లాడుతూ తమ ఎజెండాలోని ముఖ్యమైన పొదుపులు, సభ్యత్వ రుసుము, సిఐఎఫ్, ఉన్నతి, స్త్రీ నిధి, విఒఆర్ఎఫ్, జగనన్న తోడు, విఆర్ఎఫ్, ఎంకెఎస్‌పి, బ్యాంకు లింకేజీ, ఓడిలపై చర్చించారు. అదేవిధంగా పిడి ఆదేశాల ప్రకారం

మాట్లాడుతున్న హరీష్‌కుమార్

ప్రతి బుధవారం రికవరీ డే గా నిర్వహించాలని అందులో భాగంగా ప్రతి సిసి లక్ష రూపాయలు, ప్రతి విఒఎ రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు రికవరీ లక్ష్యంగా నిర్ణయించామన్నారు. మొండి బకాయిల రికవరీలో మండలాన్ని ప్రగతిలో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిసిలు, సంఘ బంధం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నేత అంజిరెడ్డికి నివాళులు

ప్రజాశక్తి-జలదంకి
ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో ఉండి ప్రజలకు సేవలందించిన పెద్ద అంజిరెడ్డి (82) మృతికి సిపిఎం, సిపిఐ నాయకులు శనివారం నివాళులర్పించారు. చినక్రాక గ్రామంలో అక్కడ భూస్వామి అయినా పెద్ద అంజిరెడ్డి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం నడిపినాడు. గ్రామంలో భూముల కోసం సామాజిక న్యాయం కోసం ఊర్లో ఉన్న అభ్యుదయ వాదులను గ్రామంలోని దళితులను కూడగట్టి పోరాటం నడిపినాడు. 1966లో బియ్యం లారీని అడ్డగించి దళితులకు గ్రామంలోని పేదలకు బియ్యం పంచిన కార్యక్రమంలో ముఖ్యమైన పాత్ర వహించాడు. 1979లో జరిగిన భూ పోరాటంలో సిపిఎం నాయకులు శివరాం సుబ్బయ్య, టి మాల్యాద్రి 'పఠాన్ కాలేషాతో కలిసి అరెస్ట్ అయ్యి జైలు జీవితం గడిపాడు. సురే గోపాల్ రెడ్డి గ్రామంలో నడిపిన అభివృద్ధి కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఆయనకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, మండల రైతు సంఘం అధ్యక్షులు వెంకటస్వామి గ్రామ కార్యకర్త వట్టికాల చంద్రయ్య, గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మాల్యాద్రి ఘనంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనకు ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు. ఆయనకు సిపిఐ నాయకులు దామా అంకయ్య, బలిజేపల్లి వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు.

కమిషనర్ రమేష్‌బాబుకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబుకు వరుసగా మూడవసారి ముచ్చటగా ఉత్తమ సేవాపురస్కారం అవార్డు రావడంతో శనివారం ఆత్మకూరు పట్టణంలోనే అరుంధతీయవాడ సచివాలయంలో సిఐటియు మండల అధ్యక్షుడు, సిపిఎం నాయకులు ఆత్మకూరు నాగయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ బస్టాండ్ చిరు వ్యాపారులతో కలిసి కమిషనర్‌ను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నాగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఉద్యోగ పరంగా ఉత్తమ సేవలు చేశారు కాబట్టే ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక అవార్డులు అందుకుంటున్నారని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆయన అండగా ఉంటూ సహాయపడుతున్నాడన్నారు. గతంలో బస్టాండ్ తొలగించిన క్రమంలో వీధినబడ్డ చిరు వ్యాపారులకు వారికి అండగా ఉండి రూములు కేటాయించి వారికి సహాయపడ్డారని కొనియాడారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ తనపై ఇంతగా అభిమానం చూపి పెద్ద ఎత్తున సన్మానం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్ బాబు, తిరుపాలు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

'ఎపిఎఫ్‌ఆర్‌ఎస్'ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర సమితి పిలుపుమేరకు శనివారం ఆత్మకూరు పట్టణంలో ధర్నా నిర్వహించారు. ఎపిఎఫ్‌ఆర్‌ఎస్ సిస్టమ్‌ను రద్దు పరచడం, పాత మస్టర్ విధానాన్ని అమలు చేసి కార్మికులపై వేధింపులు మానుకోవాలన్నారు. ఈపిఎఫ్‌లు సకాలంలో చెల్లించాలని, ఈఎస్ఐ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి మిగిలిన కార్మికులకు అరియర్స్ బకాయిలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జంగం నాగరాజు, మునీర్ భాషా, బి హజరత్తయ్య, పెంచలయ్య, నాగేంద్ర, తదితరులున్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-అనంతసాగరం
మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు, సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలని జెడ్‌పిటిసి రాపూరు వెంకటసుబ్బారెడ్డి పేర్కొ న్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో శని వారం మండల అధ్యక్షురాలు

మాట్లాడుతున్న జెడ్‌పిటిసి

పి.సంపూర్ణమ్మ అధ్యక్షతన సాధారణ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావే శానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్‌పిటిసి రాపూరు వెంకటసుబ్బారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో సిబ్బంది లేక 24 గంటలు పాటు వైద్య సేవలు నిర్వహించలేక సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారని, ఈ విషయంపై డిఎంహెచ్ఒ పెంచలయ్య దృష్టికి తీసుకొని వెళ్లగా ముగ్గురు సిబ్బందిని నియమించా మన్నారు. సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఎఎన్ఎంలు సబ్ సెంటర్లో అందుబాటులో ఉండాలని వైద్యాధికారులను ఆయన ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు నెలలకు ఒకసారి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారా.. లేదా.. వివరాలను మండల అధ్యక్షురాలను ఆయన అడిగి తెలుసుకున్నారు, అభివృద్ధి కమిటీలోని అజెండాలో ప్రజాప్రతినిధులు చూసి సంతకాలు పెట్టాలని ఆయన సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈసీసీ లేదని రాపూరు దృష్టికి సిబ్బంది తీసుకుని వెళ్లగా వెంటనే మంజూరు చేస్తానని ఆయన హామీని చ్చారు. మండలంలోని బొమ్మవరంలో రెండవ ఆరోగ్యకేంద్రంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని త్వరలో నియమిస్తారన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్నాయని ఎపిఒ వివరించగా, కామిరెడ్డిపాడు గ్రామంలో ఇప్పటివరకు ఉపాధి పనులు జరగలేదని రాపూరు ఎపిఒను ప్రశ్నించారు. రాజకీయాలు అతీతంగా ఉపాధి పనులను చేపట్టాలని ఎపిఒకు సూచించారు. మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఇటీవల నోటిఫికేషన్ విధులు చేశారు అయితే విషయం గురించి ఆ గ్రామ ప్రజా ప్రతినిధులకు తెలియదని జెడ్‌పిటిసి రాపూరు వెంకటసుబ్బారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనిపై అంగన్వాడి సూపర్వైజర్లు వివరణ కోరగా తమకు ఏమి తెలియదని సమాధానం ఇవ్వడంతో వారి తీరుపై రాపూరు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ మాట్లాడుతూ అజెండాల అంశాలను ఆమోదం తెలుపుతున్నామన్నారు. ప్రజల సమస్యలు అధికారులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలన్నారు. మండల అభివృద్ధి అధికారి ఎ.మధుసూదన్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ టీ ప్రదీప్, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

ప్రజాశక్తి-జలదంకి
రెక్కడితే గానీ డొక్కాడని పేదవారు జగనన్న ఇళ్లు నిర్మించుకోవాలంటే కష్టతరంగా ఉందని ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు అన్నారు. గట్టుపల్లి పంచాయతీ చింతలపాలెం గ్రామంలో శనివారం సిపిఐ నాయకులు లబ్ధిదారులతో కలిసి పరిశీలించి సంతకాల సేకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000 ఇంటి నిర్మాణానికి ఏ మాత్రం సరిపోదని, ఇంటి పునాదులకే సరిపోతుందన్నారు. పెరిగిన ధరలకు ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలకు అనుగుణంగా రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీలో రోడ్లు విద్యుత్ సౌకర్యాలు మంచి నీటి వసతి లేదని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. జగనన్న లే అవుట్‌లో ముళ్లు చెట్లు పెరిగి ఉన్నాయని జగనన్న పథకం కింద ఇంటి నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు వసతులు కల్పించకపోవటం వల్ల ఇంటి స్థలం పట్టాలు పంపిణీ చేసిన ఆర్థిక స్థోమత లేక లే అవుట్‌లో ఎలాంటి నిర్మాణలు చేపట్టాలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి జగనన్న కాలనీలో మౌలిక వసతులు ఇంటి నిర్మాణం చేపట్ఠాలని పేదల సొంత ఇంటి కల నిజం చేయాలని కోరారు.

నాటుసారా తయారు చేస్తే చర్యలు

ప్రజాశక్తి-అల్లూరు
ప్రభుత్వ నిబంధనలకు అతిక్రమించి నాటు సారా తయారు చేస్తే చర్యలు తప్పవని సెబ్ సిఐ నరహరావు హెచ్చరించారు. శనివారం మండలంలోని సింగపేట పంచాయతీ మూర్తిరాజపురం గ్రామంలో మాదకద్రవ్యాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా తయారీ విధానాన్ని మానుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో కూడా ఇక్కడ సమావేశాన్ని ఏర్పాటు చేసి అనేక విషయాలు వెల్లడించినట్లు పేర్కొన్నారు. బిట్రగుంట పరిసర ప్రాంతాలలో సారా తయారు చేస్తున్నారని సమాచారం రాగా ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు బుచ్చిరెడ్డిపాలెం సిఐ సూర్యనారాయణ, ఎస్ఐలు శ్రీనివాసులు, ప్రభాకర్, అంకయ్య తదితరులున్నారు.

విజిలెన్స్ విచారణ జరిపించాలి

ప్రజాశక్తి-కావలి
కావలి నియోజకవర్గంలో దగదర్తి, కావలి, బోగోలు మండలాల్లో అక్రమంగా తరలింపుపై విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు సిద్ధూ, తోట వెంకట శేషయ్య ఆధ్వర్యంలో శనివారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఆర్. డి. ఒ. వి. కె. శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జనసేన కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతిస్వామి, కిషోర్, బాబు, మనోజ్, రావినూతల చిన్న, మోహిద్, విజయ్ కుమార్, వాహిద్, జోషి, సురేష్, అలహరి ఫణి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

తహశీల్దారుకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి
వెనుకబడిన మెట్ట ప్రాంత ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన తహశీల్దార్ సానా.శ్రీనివాసులు రెడ్డిని జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు ప్రసంసించి అవార్డును అందజేయడం అభినందనీయమని వైసిపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు. శనివారం తహశీల్దార్‌ను శాలువాలు పూలమాలు స్వీట్స్‌తో సన్మానించి అభినందనలు తెలిపారు. చిన్న వయసులోని తహశీల్దార్ బాధ్యతలు చేపట్టి మెట్ట ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందించడంపై జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా మాజీ మండల కన్వీనర్ మూలే.సుబ్బారెడ్డి, ఎంపిటిసిలు గొల్లపల్లి తిరుపతి, సుభాన్, సర్పంచ్ కొల్లుబోయిన కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల వెంగళరెడ్డి, అలాగే ఉప సర్పంచ్ ముత్తుజ హుస్సేన్, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్థాని, కన్నెమరకల పెంచలయ్య, సర్పంచులు, దానరపల్లి గౌస్ మొహిద్దీన్, శకునాలపల్లి కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, కొండాయపాలెం పంచాయతీ మాజీ సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు శ్రీనివాసన్ రెడ్డి, అలాగే టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, ఉపాధ్యక్షులు నరసింహులు, టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు మా బాషా, మేస్త్రి వెంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్ శివకృష్ణ, వైసిపి నాయకులు సురేష్ జబ్బర్, హజరత్తయ్య పాల్గొన్నారు.

డాక్టర్ ఆదిశేషయ్యకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు మాజీ జెడ్‌పిటిసి, వైసిపి మున్సిపల్ సచివాలయాల కో ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్యను శనివారం ఆత్మకూరు వైసిపి పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, సిండికేట్ ఫార్మర్స్ సొసైటి చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, డాక్టర్ ప్రణీత్, పలువురు ప్రముఖులు ఆయన అభిమానులు తెలిపి ఘనంగా సన్మానించారు. ఆమెరికా పర్యటనను ముగించి స్వదేశానికి విచ్చేసిన ఆయనను కలిసి అభినందనలు తెలిపి సత్కరించినట్లు వారు తెలిపారు.

అద్దె నగదు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి
11 నెలలుగా సచివాలయకు ఇవ్వాల్సిన అద్దె నగదును రూ.22 వేలను సచివాలయ కార్యదర్శి వెంకటరమణ సిబ్బంది నిర్వాహకులకు అందజేశారు. శనివారం మండల పరిధిలోని గుడినెరవ గ్రామంలో తిరుమలాపురం పంచాయతీ సచివాలయం అద్దె నగదను ఉన్నతి అధికారుల ఆదేశాల మేరకు సచివాలయ అద్దె నిర్వాహకులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ అద్దె నిర్వాహకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెంచు కిషోర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
మండలంలోని పున్నూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేత నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నబోయిన చెంచు కిషోర్‌యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం పున్నూరు గ్రామస్తులు, తెలుగుదేశం కార్యకర్తలు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను అభిమానులు పూలమాలలు, శాలువాతో సత్కరించారు.

తిప్ప గ్రామంలో కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాల తిప్ప గ్రామంలో శనివారం తెల్లవారు జామున సెబ్ డి.ఎస్.పి. కిషోర్ రెడ్డి, కావలి సెబ్ సిఐ శ్రీనివాసులు, కందుకూరు, బుచ్చి, కోవూరు సెబ్ సి.ఐ లు,ఎస్.ఐలు కావలి రూరల్ సిఐ రాజేష్, బిట్రగుంట ఎస్ఐ చిన్న బలరామయ్య, దగదర్తి ఎస్ఐ సుమన్, అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి వారి సిబ్బందితో కలిసి అనుమానిత వ్యక్తుల గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ డిఎస్‌పి మాట్లాడారు. సమాజంలో అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికి టిడిపి'

ప్రజాశక్తి-కావలి : చలంచర్ల గ్రామంలో శనివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ టిడిపి గతంలో చేసిన అభివృద్ధిని, గ్రామానికి చేయాల్సిన పనులపై చర్చించారు. చలంచర్ల గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకున్నారు. అక్కడ సమస్యలపై ప్రజలతో మాట్లాడుతూ దోచుకోవడం దాచుకోవడం తప్ప శాసనసభ్యులు కావలి నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని

ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఆ గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై గళం విప్పారు. త్వరలోనే టిడిపి అధికారంలోకి రాబోతుం దని ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరించి, ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని మాలేపాటి సుబ్బానాయుడు కోరారు. మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ముఖ్య నాయకులు గుర్రం హరికృష్ణ, గుర్రం సునీల్, చాగంటి వెంకటేశ్వర్లు, సౌభాగ్యమ్మ, పేపల భాస్కర్ నాయుడు, గంటా మల్లికార్జున, గుర్రం మానస, రత్నం రాజు, చిమ్మిలి మార్కండేయులు, గుర్రం మనోహర్, మానం మోహన్, తాళ్లూరు సుధాకర్, చెక్క మల్లికార్జున, పి.సుబ్బారావు, టి.మల్లికార్జున, చిమ్మిలి ప్రభాకర్, శ్రీనివాసులు, కంచర్ల సబ్బరత్నమ్మ, శారద, చిమ్మిలి భాగ్యశ్రీ, చిమ్మిలి లక్ష్మీ, గుర్రం రజిని, తదితరులున్నారు.

మద్దతు ధర చట్టం అమలు చేయాల్సిందే..

ప్రజాశక్తి-నెల్లూరు
స్వామినాథన్ కమిషన్ సూచనల మేరకు అన్ని పంటలకు సి2ప్లస్ 50ని అనుసరించి మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని ప్రభుత్వాలు అమలు చేయాలంటూ రైతు సంఘాల సమన్వయ సమితి డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నించిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలంటూ రైతులు ఏడాది పాటు ఉద్యమం చేసి విజయం సాధించారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలుకు నోచుకోకపోవడంతో దేశవ్యాప్తంగా ట్రాక్టర్ల ర్యాలీని నిర్వహించాలని కేంద్ర కమిటీ పిలుపు నిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సహాయంతో ఈ ట్రాక్టర్ల ర్యాలీని భగ్నం చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేసింది. ఈ క్రమంలో నగరంలో రైతు సంఘాలు నిర్వహించ తలపెట్టిన ట్రాక్టర్ల ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. చివరకు రైతులు నిరసన ప్రదర్శన చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం కనీసవేతనంగా రూ.26వేలు అందజేయాలని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి గ్రాడ్యుటీ అందజేయాలని, ఇటీవల వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు వంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ విభాగం సిడిపిఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కోర్టులో గత ఏడాది జరిగిన దొంగతనం కేసుకు సంబంధించిన సిబిఐ విచారణ వడివడిగా సాగుతుంది. ఇప్పటికే మూడు సార్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని సిబిఐ అధికారులు విచారణ చేశారు. సిబిఐ విచారణకు హాజరైన టిడిపి సీనియర్ నాయకులు, పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రస్తుత రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎవరికి వారు తమవైపే న్యాయం ఉందని, గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎపికి ప్రత్యేక హోదా కల్పించాలని, విభజన చట్టాన్ని అనుసరించి కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలను, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేసి తీరాలంటూ బస్సు యాత్రను విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు కలిసి ప్రారంభించాయి. ప్రత్యేక హోదా.. విభజన హామీలు సాధన కోసం విద్యార్థి, యువజన సంఘాలు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్రకు డివైఎఫ్ఐ యువజన సంఘం, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎఐవైఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాలు, వామపక్ష పార్టీలు ఘన స్వాగతం పలికారు. జిల్లాలో దళితులపై ఈ ప్రభుత్వ హాయాంలో ఎక్కువగా జరుగుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ దారుడుల నివారణకు చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో బాధితులకు సకాలంలో న్యాయం జరగకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని మాజీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు వైసిపి ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. ఈ సమస్యపై మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఆయన స్వయంగా కలిసి దళితులపై జరుగుతున్న దాడులను వివరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వీక్షణం

నేడు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
మనోహర్ రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పేరుతో ప్రతి సంవత్సరం అపస్మా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించడానికి జిల్లాలోని అన్ని ప్రయివేట్ మేనేజ్మెంట్ పాఠశాలలోని విద్యార్థులకు ప్రతిభా పరీక్షలను ఆదివారం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రాంగణంలో చేపడతామన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు క్యాష్ అవార్డులు ఇస్తామని తెలిపారు. ఇందులో దాదాపు 15 పాఠశాలలు పాల్గొంటున్నాయన్నారు. ఈ స్థాయిలో మెరిట్‌గా నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి నజీర్ భాషా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, మండల పరిషత్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఠాగూర్ రమణారెడ్డి, నలంద భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రగతి రామ్మోహన్ రెడ్డి కోరారు.

Notice Under CPC Order 22 Rule -4
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 1205 / 2019
O.S.No. 21/2017

పొల్లకాయల లక్ష్మమ్మ
వగైరాలు - పిటిషనర్స్ / వాదులు
Vs
షేక్.హజీబాషా
వగైరాలు - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
To,
R4:- **షేక్.ఆరీఫా,** తండ్రి **హజీబాషా**
R5:- **షేక్.ఆసీఫా,** తండ్రి **హజీబాషా**
R6:- **షేక్.సాదిఖా,** తండ్రి **హజీబాషా**
మోర్ సూపర్ మార్కెట్ వెనుక, సంతోష్ నగర్, కందుకూరు పట్టణం, నెల్లూరు జిల్లా.
అమ్మ,
పై దావాలో చనిపోయిన షేక్. హజీబాషా గారికి మిమ్ములను వారసులుగా అంగీకరించి 4 నుంచి 6 ప్రతివాదులుగా మిమ్ములను చేర్చమని కోరి పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై మీకు నోటీసు నిమిత్తం **16-2-2023** తేది వాయిదా వేయబడినది. కావున పై వాయిదాకు ఉ॥ **10.30** ని॥ పై కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By Order
టి. తిరుమల రావు
పిటిషనర్ తరపు న్యాయవాది